## రేపటి నుండి తిరుమలనాథ స్వామివారి జాతర ఉత్సవాలు

**పూడూరు, మే 20, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని రాకంచెర్ల గ్రామ శివారులో వెలసిన శ్రీ తిరుమలనాథ స్వామి (యోగా నంద లక్ష్మీనర్సింహ్మా స్వామి) జాతర ఉత్సవాలు ఈ నెల 22వ తేదీ నుండి 26వతేదీ వరకు నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్ కమ్లీబాయి పెంటయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22వతేదీ బుధవారం ఉదయం 11 గంటలకు అఖండ దీపారాధన, ద్వజా రోహణము, 23వతేదీ గురువారం సాయంత్రం 6 గంటలకు శ్రీ తిరుమల నాథ స్వామివారి కళ్యాణం, రాత్రి 10 గంటలకు రథోత్సవము కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. 24వతేదీ శుక్రవారం రాత్రి 10 గంటలకు దోపోత్సము, 25వతేదీ శనివారం ఉదయం 8.30 గంటలకు సహస్ర పుష్పార్చన, 26వతేదీ ఆదివారం ఉదయం 10.30 గంటలకు చక్రతీర్థం కార్యక్రమా లు ఉంటాయని తెలిపారు. కళ్యాణం జరిపించు భక్తులు ముందుగా ఆలయం నందు సంప్రదించాలని, సమయా నుకూ లంగా భజన కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమాలకు భక్తులు భారీసంఖ్యలో హాజరై జయ ప్రదం చేయాలని కోరారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## పిడుగు పాటుకు మూగజీవులు మృత్యువాత

### హాజీపూర్‌లో ఘటన.. ఐదు మేకలు బలి

**యాలాల మే 20, ప్రభాతవార్త :** పిడుగు పాటుతో ముగ్గురు మృతి చెందిన 24 గంటల్లోనే మరో ఘటన చోటుచేసుకుంది. కానీ ఈసారి మూగ జీవులపై పడి 5 మేకలను బలితీసుకుంది. యాలాల మండలం హాజీపూర్‌కు చెందిన మొగులప్ప అనే రైతు ఎప్పటిలాగేతన మేకలను తీసుకొని శివారులోని పొలం వద్దకు వెళ్లాడు. సోమవారం భారీ మెరుపులతో కూడిన వర్షం పడింది. దీంతో మేకలు పక్కనే ఉన్న చెట్టుకిందకు వెళ్లాయి. భారీ మెరుపులు, ఉరుములు రావడంతో పిడుగు పడింది. దీంతో మేకలు అక్క డిక్కడే మృత్యువాత పడ్డాయని తెలిపారు. విషయం తెలుసుకున్న యాలాల పశు వైద్యా ధికారి శ్రీకర్‌రెడ్డి ఘటనా స్థలిని చేరుకొని పరిశీలించారు. మేకల మృత్యువాతతో తనకు తీవ్ర నష్టం వాటిల్లిందని ప్రభుత్వం తనను ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.



మృతి చెందిన మేకలు

## ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ చర్యలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శంకర్ నాయక్ తెలిపారు. సోమవారం ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఐఓ మాట్లాడుతూ... పరీక్షలల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా సజావుగా జరిగేలా అధికారులందరూ సహకరించాలన్నారు. ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 24 నుండి జూన్ 3వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి సంవత్సరం పరీక్ష ఉదయం 9 నుండి 12 గంటల వరకు అదేవిధంగా రెండవ సంవత్సరం పరీక్ష మధాహ్నం 2 : 30 నుండి 5 : 30 వరకు రెండు దఫాలుగా పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్షలు నిర్వహించేందుకు వికారాబాద్ 6, తాండూరు 4, పరిగి 4 పరీక్ష కేంద్రాలను అదేవిధంగా నవాబ్ పేట్, పెద్దేముల్ , మార్పల్లి , మొమిన్ పేట్, దోమ కొడంగల్, కుల్కచర్ల మండలాల్లో ఒక్కో పరీక్ష కేంద్రం చొప్పన మొత్తం 20 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలను కల్పించినట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలిసు బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించా లని ఆయన తెలిపారు. సమీక్ష సమావేశంలో ఆర్టీసి డిపో మేనేజర్ బిక్షు నాయక్, పోస్టల్ అధికారి పద్మారావు, విద్యుత్ శాఖ ఏడి రామచంద్రయ్య, ఆర్డీఓ డిఎఓ గోవిందమ్మ, పోలిస్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, జూనియర్ లెక్చరర్ బుచ్చయ్య, వైద్య ఆరోగ్య శాఖ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

### బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో చదువుకునేందుకు దరఖాస్తులు స్వీకరణ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** బెస్ట్ అవైలేబుల్ పాఠశాలలో చదువుకునేందుకు గిరిజన బాలబాలికలు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు. వికారాబాద్ జిల్లాలో చదువుకున్న జిలల్లా వాస్తవ్యులైన గిరిజన బాల బాలిక నుండి 2024-25 విద్యా సంవత్స రమునకు బెస్ట్ అవైలేబుల్ 3,5,8వ తరగతులల్లో ప్రవేశాలకై దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 64 సీట్లు ఖాళీలు ఉండగా 3వ తరగతిలో 32కు లంబాడ బాలురు 18, బాలికలు, 1 చెంచుకు 3 ఖాళీలు ఉండగా బాలురు 1, బాలికలు 2కి అకాశం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఐదవ తరగతిలో 16 ఖాళీలు ఉండగా 10 లంబాడా బాలురకు ,4 బాలికలకు ,చెంచులకు 2 ఉండగా ఇందులో బాలురు బాలికలకు ఒక్కొక్కటి చొప్పున కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిదంగా 8వ తరగతిలో 16 ఖాళిలో లంబాడ బాలురు 11, బాలికలు 4 ఖాళీలు ఉండగా ఒక చెంచు బాలికకు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అర్హత కలిగిన వవారు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మే 21 నుండి జూన్ 6 వరకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో దరఖాస్తుల పొంది జూన్ 6వ తేది సాయంత్ర 5 గంటలలోపు కార్యాలయ పరిధిలో తమ దరఖాస్తులను సమర్పించాలన్నారు. జూన్ 12వ తేదిన లాటరీ విధానం ద్వారా విద్యార్థుల ఎంపిక ఉంటుందని ఎంపికైన విద్యార్థుల జాబితా జూన్ 13న జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయంలో ప్రదర్శించబడుతుందని ఆయన తెలిపారు. పాఠశాలలో ప్రవేశానికి అవకాశం వచ్చిన వారు జూన్14న విద్యార్థులు పాఠశాల నందు రిపోర్టు చెయాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఏదైన సమాచారం కోసం 9948663055ను సంప్రదించవలంనదిగా ఆయన పేర్కొన్నారు.

### ఐటిఐ కోర్సులలో మొదటి విడత ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** ఐటిఐ కోర్సులలలో మొదటి విడత ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా జిల్లా కన్వీనర్, ఐటిఐ ప్రిన్సిపాల్ నరేంద్ర బాబు తెలిపారు. ఐటిఐ మొదటి విడత అడ్మిషన్స్ కొరకు వికారాబాద్ జిల్లాలోని ప్రభుత్వ ,ప్రైవేట్ ఐటిఐ కోర్సులలో 2024-25 26-26 సంవత్సరం మరియు 2 సంవత్సరం ) విద్యాసంవత్సరానికి గాను కళాశాలలో చేరేందుకు విద్యార్థులు నుండి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఐటిఐ తెలంగాణ వెబ్ సైట్‌లో ఆన్‌లైన్‌లో మే 21 నుండి జూన్ 16వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇట్టి సదా అవకాశన్ని ఆసిక్తిగల 10వ తరగతి ,8వ తరగతిలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. ఒరిజినల్ సర్టిఫికెట్లను స్కాన్ చేసి వెబ్‌సైట్ లో అప్లోడ్ చేయవలసిందిగా ఆయన తెలిపారు. మరిన్ని వివరాముల కోసం 9177472 488, 8555865421 నెంబరల్లనను సంప్రదించవలసిందిగా ఆయన పేర్కొన్నారు.

### ఇంటర్ పరీక్ష ఫీజు గడువు పెంపు : డిఐఓ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఈనెల 21వ తేది వరకు పరీక్ష ఫీజు గడవు పెంచినటున్ల జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి శంకర్ తెలిపారు. సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధిత కళాశాలలో 2 వేల రూపాయల ఆలస్య రుసుంతో చెల్లించవచ్చునని ఆయన తెలిపారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు ,కళాశాల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు తెలంగాణ ఇంటర్ బోర్డు ఈ నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. ఇంతకు ముందు ఫీజు చెల్లించని విద్యార్థులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

### ఐటిఐలో చేరడానికి దరఖాస్తు చేసుకోవాలి

**మేడ్చల్, మే 20. ప్రభాతవార్త :** ఐటిఐలో వివిద కోర్సుల్లో చేరడానికి ధరఖాస్తు చేసుకోవాలని ఐటిఐ ప్రిన్సిపల్ శైలజ ఓ ప్రకటనలో కోరారు. ఐటిఐలో ఒక సంవత్సరం కోర్సులైన వైల్డర్, డిజిల్ మెకానిక్, సిటిపిఎ ట్రేడ్‌లు, రెండు సంవత్సరాల కోర్సులైన ఫిట్టర్, టర్నర్, ఎలక్ట్రిషియన్, ఎలక్ట్రానిక్ మెకానిక్, మోటార్ మెకానిక్ వెహికిల్ ట్రేడ్‌లు ఉన్నాయని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాదించి 14 సంవత్సరాలు పైబడిన వారు ఈ కోర్సుల్లో చేరడానికి అర్హులని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ద్వారా జూన్ 10వ తేదీలోపు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## మేయర్, కార్పొరేటర్ల కిడ్నాప్ యత్నంపై చర్యలు తీసుకోవాలి

### పీర్జాదీగూడ బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు



ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్‌పార్టీ నాయకులు

**ఘట్‌కేసర్, మే 20, ప్రభాతవార్త:** ఔటర్‌రింగ్ రోడ్డుపై మేయర్ జక్కా వెంకట్‌రెడ్డితో పాటు పలువురు కార్పొరేటర్లను అపహరించే ప్రయత్నం చేసిన వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పీర్జాదీగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్‌పార్టీ ప్రధానకార్యదర్శి ఎడవెల్లి రఘువర్దన్‌రెడ్డి సోమవారం ఘట్‌కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీస్‌స్టేషన్‌లో సీఐ సైదులను కలిసిన రఘువ ర్దన్‌రెడ్డి, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు ఆదివారం సాయంత్రం జరిగిన కిడ్నాప్‌యత్నం, దౌర్జన్యంపై తెలియజేశారు. పీర్జాదీగూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్‌పార్టీకి చెందిన కార్పొరేటర్లు సూర్యపేట నుంచి ఎయిర్‌పోర్ట్‌లోని నోవాటెల్ హోటల్‌కు మూడు కార్లలో వెళ్తుండగా పెద్దఅంబర్‌పేట్ ఎంట్రీలో ఓఆర్ఆర్‌పై అమర్‌సింగ్, టి.శ్రీధర్‌రెడ్డి, బి. నవీన్‌రెడ్డి, ఎం.చంద్రారెడ్డి, సిహెచ్.జగదీశ్వ ర్‌రెడ్డి, కుర్ర శివకుమార్‌గౌడ్, సిహెచ్.నర్సింహ్మారెడ్డిలు తమ అనుచరులతో 10 కార్లలో 50 మంది దాకా వచ్చి దౌర్జన్యం చేసి అడ్డగించి కిడ్నాప్‌కు యత్నించారని తెలిపారు. మేయర్‌తో పాటు కార్పొరేటర్లు కార్లను వెంబడిసు ్తడటంతో వేగంగా పోనిచ్చి గచ్చిబౌలి, పటాన్‌చెరువు, మేడ్చల్, శామీర్‌పేట్ మీదుగా వచ్చి పోలీసులకు, మీడియాకు సమాచారం ఇచ్చిరని తెలిపారు. గంట పాటు ఓఆర్ఆర్‌పై భయంతో వచ్చి ఘట్‌కేసర్ వద్ద ఎగ్జిట్ 9లో టోల్‌ప్లాజాకు చేరుకోగా అక్కడికి వచ్చిన మీడియా, బీఆర్ఎస్ శ్రేణుల సహకారంతో పీర్జాదీగూడకు చేరుకున్నారని తెలిపారు. టోల్‌ప్లాజా వద్ద అమర్‌సింగ్, చంద్రారెడ్డి ఇతరుల కార్లు బీఆర్ఎస్ నాయకులు, మీడియాను చూసి వెళ్లి పోయాయని పేర్కొన్నారు. టోల్‌ప్లాజాలో సీసీ టీవి కెమెరాలను పరిశీలించి మేయర్, కార్పొరేటర్లను కిడ్నాప్ చేయడానికి యత్నించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని మేయర్ వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లకు భద్రత కలి ్పంచాలని విష్ణువర్దన్‌రెడ్డి, నాయకులు సీఐకి విజ్ఞప్తి చేశారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్న మీ సేవా కమిషనర్ రవి కిరణ్, పాల్గొన్న కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, అధికారులు

## మీ సేవ నుంచి ధృవపత్రాలు జారీకి అవసరమైన మార్పులు, చేర్పులు

### మీ సేవా కమిషనర్ రవి కిరణ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 20, ప్రభాతవార్త** మీ సేవా కేంద్రాల ద్వారా జారీ చేసే ధృవపత్రాలను సులభతరంగ జారీ చేయటానికి అవసరమైన మార్పులు, చేర్పులు చేయటం జరుగుతుందని మీ సేవా కమిషనర్ రవి కిరణ్ పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మీ సేవా కమిషనర్ రవికిరణ్‌తో పాటు జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిలు పాల్గొనటం జరిగింది. ఈ సందర్భంగ మీ సేవా కమిషనర్ రవి కిరణ్ మాట్లాడుతూ ప్రతి మండల పరిధిలోని మీ సేవా కేంద్రాల ద్వారా జారీ చేసే ప్రక్రియలో ఏర్పడుతున్న ఇబ్బందులు, కొన్ని సమస్యలను మండ లాల తహసీల్దార్‌లు కమిషనర్ దృష్టికి తీసుకరావటం జరిగిందన్నారు. మీ సేవా ద్వారా జారీ చేసే ధృవపత్రాలు సులభతరంగ అందించటానికి మార్పులు, చేర్పులు చేయాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ గౌతమ్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, మండలాల తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విషపూరితంగా లక్ష్మీనారాయణ చెరువు : ఎంపిపి



వివరాలు తెలుసుకుంటున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

### పట్టించుకోని కాలుష్య నియంత్రణ మండలి

**ఘట్‌కేసర్, మే 20, ప్రభాతవార్త:** ఎదులాబాద్‌లోని లక్ష్మినారాయణ చెరువు కాలుష ్యపు నీటితో విషపూరితంగా మారిందని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని లక్ష్మినారాయణ చెరువులో చేపలు చనిపోవడంతో సోమవారం ఆయన చేరుకొని పరిశీలించారు. ఈసందర్భంగా స్థానిక నాయకులు, మత్స్యకారులు చెరువు కాలుష్యం, చేపల మృత్యువాతపై అధికారులకు పలుసార్లు ఫిర్యాదు చేసినా ఏలాంటి స్పందన లేదని ఎంపిపికి తెలియజేశారు. డంపింగ్‌యార్డ్ కలుషిత జలాలు, కంపెనీల వ్యర్థ రసాయనాలు, డ్రైనేజీ నీరు పెద్దఎత్తున ఎరుమల్లెవాగు ద్వారా వచ్చి చెరువులో చేరుతుండటంతో నీరు విషతుల్యమై చేపలు చనిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు కాలుష్యంపై కాలుష్య నియంత్రణ మండలి అధికారులు స్పందించక పోవడంతో చేపలు చనిపోతున్నాయని మనుషుల ప్రాణాలకు కూడా ప్రమాదం పొంచి ఉందని ఎంపిపి సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. సంబంధిత అధికారులు ఇకనైనా కాలుష్యాన్ని అరికట్టి చెరువులో విషపూరిత జలాలు రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని ఎంపిపి డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ బట్టె శంకర్, మాజీ వార్డుసభ్యులు సురేశ్, గంగపుత్ర సంఘం అధ్యక్షులు యాదగిరి, ప్రధానకార్యదర్శి నరసింహ, మాజీ అధ్యక్షులు మెంగ బాలక్రిష్ణ, నాయకులు బట్టె లక్ష్మణ్‌రావు, భాస్కర్‌గౌడ్, అశోక్, సురేందర్, బాలయ్య, భాను, భాలప్రసాద్, విజయ్, సుధాకర్, నరేందర్‌రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ స్థానంలో టిజి ఇక అమలు చేయాలి

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 20, ప్రభాతవార్త** టిఎస్ స్థానంలో టిజిగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినందున మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ జిల్లా అధికారులు వెంటనే అమలు చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన పేర్కొంటూ ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రివియేషన్స్ సూచించే టిఎస్ స్థానంలో టిజిని వినియోగించాలని కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసినందున తెలంగాన రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చినట్లు తెలిపారు. జిల్లాలో ఇకపై అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ఏజెన్సీలు, పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, స్వయం ప్రతిపత్తి గల (అటానమస్) సంస్థలు, కార్పొరేషన్లు, వెబ్‌సైట్‌లు, ఆన్‌లైన్ ప్లాట్ ఫారమ్‌లు, ఏదైనా ఇతర అధికారిక కమ్యూనికేషన్స్ సైతం తెలంగాణ కోడ్‌ను టిఎస్‌కు బదులుగా టిజిని వాడాలని కలెక్టర్ గౌతమ్ సూచించారు. లెటర్‌ప్యాడ్స్, రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్‌సైట్లు, ఆన్‌లైన్ జీవోలు, ఇతర అధికారిక కమ్యూనికేషన్లు అన్నింటిపై టిఎస్ స్థానంలో టిజిగా మార్చాలని అన్నారు. ప్రభుత్వ శాఖలు ద్వారా నిర్వహించే ఉత్తర, ప్రత్యుత్తరాలలో టిఎస్‌కు బదులుగ టిజిని రాయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

### వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో ప్రవేశానికి అడ్మిషన్స్ ప్రారంభం

**శామీర్‌పేట (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), మే 20, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా దేవరయాంజాల్‌లోని ఎస్‌సి వెల్ఫేర్ రెసిడెన్షియల్ బిల్డింగ్‌లో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో పదమూడవ బ్యాచ్ అడ్మిషన్స్ ప్రారంభమైనట్లు, ఆసక్తి ఉన్న అభ్యర్థులు వివిధ కోర్సుల్లో శిక్షణ పొందటానికి ధరఖాస్తులు చేసుకోవాలని మేడ్చల్ జిల్లా యువజన, క్రీడల అధికారిణి వీణ కంటే కోరారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో ఉన్న దేవరయాంజాల్‌లోని ఎస్‌సి వెల్ఫేర్ బిల్డింగ్‌లో కొనసాగుతున్న వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో వివిధ కోర్సుల్లో చేరటానికి ధరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు. దీనిలో టైలరింగ్, కంప్యూటర్, బ్యూటీషియన్, మొబైల్ సర్వీసింగ్, డోమెస్టిక్ ఎలక్ట్రీషియన్, సోలార్ టెక్నిషియన్, సిసి కెమెరా ఇన్ స్టాలేషన్, రిపేరింగ్ వివిధ ట్రేడ్‌లలో శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత ట్రేడ్‌లలో శిక్షణ పొందటానికి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం ఇన్‌స్ట్రక్టర్స్ 7989 405049, 8639498660, 7981766528 ఫోన్‌నెంబర్లలో సంప్రదించవచ్చని ఆమె సూచించారు.

## పిడుగు పాటుకు మరో వ్యక్తి మృతి

### పాత తాండూరులో విషాదం

**తాండూరు, మే 20, ప్రభాతవార్త :** వర్షాకాలం ఆరంభంలోనే వికారాబాద్ జిల్లా తాండూరులో పిడుగు పాట్లు ప్రజలను హడలెత్తిస్తున్నాయి. యాలాల మండలంలో పిడుగు పాటుకు ముగ్గురు మృతి చెందిన ఘటన మరువక ముందే తాండూరు పట్టణంలో మరో సంఘటన చోటు చేసుకుంది. తాండూరు మున్సిపల్ పరిధిలోని పాత తాండూరు ప్రాతంలో చెట్టుపై పిడుగు పడి ఓ వ్యక్తి మృతి చెందగా మరో యువకుడు గాయాలపాలయ్యాడు. ఈ సంఘటన పాత తాండూరులో విషాదాన్ని నింపింది. ఇందుకు సంబందించి బాధితులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పాత తాండూరుకు చెందిన పూరి శేఖర్(40) కిరాణ షాపు నిర్వహిస్తు జీవనం సాగిస్తున్నాడు. సోమవారం మధ్యాహ్నం ఇంటి నుండి బయటకు వెళ్లిన శేఖర్ అకస్మాత్తుగా వర్షం కురవడంతో ఓ చెట్టుకిందకు వెళ్లాడు. అదే ప్రాంతంతలో క్రికెట్ ఆడుతున్న మరో యువకుడు హన్మంతు కూడా చెట్టుకిందకు వెళ్లాడు. అకస్మాత్తుగా చెట్టుమీద పిడుగు పడటంతో శేఖర్ అక్కడికక్కడే మృతి చెందాడు. హన్మంతు తీవ్రగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించగా శేఖర్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. హన్మంతు పరిస్థితి ఆందోళన కరంగా ఉందని బాదిత కుటుంబసభ్యులు తెలిపారు.



పిడుగు పాటుకు మృతి చెందిన పూరి శేఖర్

## జిల్లాకు గిరిజన బాల,బాలికలకు బిఎఎస్‌లో 46సీట్లు కేటాయింపు : కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 20, ప్రభాతవార్త** 2024-2025 విద్యా సంవత్సరంనకు గిరిజన బాల, బాలికలకు బెస్ట్ అవైలబుల్ స్కూల్ (బిఎఎస్) లో ప్రవేశానికి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా 46సీట్లు మంజూరు చేయటం జరిగిందని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అందులో 3వ తరగతిలో 22సీట్లు, 5వ తరగతిలో 12సీట్లు, 8వ తరగతిలో 12సీట్లు కేటాయించటం జరిగిందన్నారు. గిరిజన తెగలకు చెందిన లంబాడ, ఎరుకుల, ఇతర ఉపకులాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ధరఖాస్తులు చేసుకొనటానికి చివరి తేదీ 2024జూన్ 6వ తేదీ సాయంత్రం 5గంటల వరకు గడువు అని అన్నారు. ధరఖాస్తులు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయంలో ఈ నెల 21వ తేదీ నుంచి ఉచితంగ ధరఖాస్తులను ఇవ్వటం జరుగుతుందని అన్నారు. ధరఖాస్తులతో పాటు కావలసిన ధృవపత్రాలు కులం, ఆదాయం, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, చదువు చున్న పాఠశాల నుంచి పొందిన బోనఫైడ్ సర్టిఫికెట్స్, 2పాస్ ఫోటో సైజ్ ఫోటోలు లెటెస్ట్‌వి సమర్పించాలన్నారు. గిరిజన విద్యార్థిని, విద్యార్థులు అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జూన్ 6వ తేదీ సాయంత్రం 5గంటల వరకు ధరఖాస్తులు స్వీకరించటం జరుగుతుందని, ఆ తరువాత వస్తే స్వీకరించటం జరగదన్నారు. మరిన్ని వివరాలకు సెల్‌నెంబర్ 9959159629ను సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

## గేటు దిమ్మె కూలి చిన్నారి మృతి

**షాద్‌నగర్, మే 20, (ప్రభాతవార్త) :** ప్రమాదవశాత్తు ప్రహరీ గోడకు ఉన్న గేటు దిమ్మె కూలి చిన్నారి మృతి చెందిన సంఘటన ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మధురాపూరం గ్రామంలో చోటు చేసుకుంది. సంఘటన వివరాల్లోకి వెళితే... గ్రామానికి చెందిన పినమోని మల్లేష్ రమాదేవి దంపతుల చిన్న కూతురు సాక్షి (4) తోటి చిన్నారులతో కలిసి ఆటలాడుకుంటూ వెళ్లి ఎదురింటి వారి ముందు ప్రహరీగోడకు మరమ్మత్తుల నిమిత్తం ఒరిగి ఉన్న గేటు దిమ్మె పట్టుకుంది. దాంతో ఆ దిమ్మె చిన్నారి సాక్షిపై పడటంతో తల చితికిపోయి అక్కడికక్కడే మృతి చెందింది. అప్పటి వరకు చక్కగా అడుకున్న చిన్నారి ఒక్కసారిగా విగతజీవిగా మారడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. ఇంటి ముందు నిర్లక్ష్యంగా వదిలేసిన గేటు వల్లే తమ చిన్నారి మృతి చెందిందని ఆ ఇంటి ఓనరు కరుణం మధుపై చట్టపర్యమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఘట్‌కేసర్, మే 20, ప్రభాతవార్త: మంగళవారం విద్యుత్ లైన్ల నిర్వహణ పనుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఘట్‌కేసర్ విద్యుత్ ఏఈ జి. సతీష్‌కుమార్ తెలిపారు. ఘట్‌కేసర్ ఉపకేంద్రం పరిధిలోని యంనంపేట్ 11 కేవీ ఫీడర్ పరిధిలో కరెంట్ తీగల కింద చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కరెంట్ ఉండదని తెలిపారు. యంనంపేట్, తిరుమలవెంచర్, వసంత్‌వాలీ, శ్రీరామ్‌ఎన్‌క్లేవ్, ఇస్మాయిల్‌ఖాన్‌గూడ, విహారి హోమ్స్, జయనగర్, హెవెన్స్‌కాలనీ, శ్రీనివాస్ నగర్ కాలనీలో రెండు గంటల పాటు విద్యుత్ నిలిపివేస్తామని తెలిపారు. శివారెడ్డిగూడ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిదిలోని శివారెడ్డిగూడ, మారుతీనగర్, మైసమ్మగుట్టకాలనీ, బండారి బ్లోసమ్స్, యాదాద్రి రెసిడెన్సీ, ఘణాపూర్‌లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంట్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ సతీష్‌కుమార్ కోరారు.

### ఘట్‌కేసర్‌లో కరెంట్ సరఫరాలో 4 గంటల అంతరాయం

**ఘట్‌కేసర్, మే 20, ప్రభాతవార్త:** విద్యుత్ లైన్ల నిర్వహణ పనుల కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు నారపల్లి విద్యుత్ ఏఈ వి.ప్రదీప్‌కుమార్ తెలిపారు. సింగాపూర్ టౌన్‌షిప్ ఉపకేంద్రం పరిధిలోని అన్నోజీగూడ 11 కేవీ ఫీడర్ పరిధిలో కరెంట్ తీగల కింద చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కరెంట్ ఉండదని తెలిపారు. అన్నోజీగూడ, ఎస్ఎల్ఎన్ఎస్‌కాలనీ, ఎల్ఐజీకాలనీ, జైపురికాలనీ, సత్యనగర్‌కాలనీ, సాయినగర్‌కాలనీ, ఇందిరనగర్‌లలో రెండు గంటల పాటు విద్యుత్ నిలిపివేస్తామని తెలిపారు. ఆర్‌జికె 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిదిలోని ఆర్‌జికె బ్లాకులు, ఆర్ఎన్ఆర్ హైట్స్, మయూరి దవలపర్స్, సాయినగర్, ఎమరాల్డ్ హైట్స్, సూర్యనగర్‌లలో మధ్యాహ్నం 12 గంట నుంచి 2 గంటల వరకు కరెంట్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని తెలిపారు. పోచారం 11కేవీ ఫీడర్ పరిధిలోని పోచారం, డాక్టర్స్ కాలనీ, విజయ్‌సాయి ఎన్‌క్లేవ్‌లలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్ర ం 5 గంటల వరకు కరెంట్ ఉండదని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ ప్రదీప్‌కుమార్ కోరారు.



అలియాబాద్ గ్రామం వారు శామీర్‌పేట పెద్ద చెరువు కట్టమైసమ్మ పండుగ సందర్భంగ అమ్మవారిని దర్శించుకున్న గ్రామ పెద్దలు, నాయకులు, భక్తులు

## ఘనంగా కట్టమైసమ్మ జాతర

**శామీర్‌పేట, మే 20, ప్రభాతవార్త** అలియాబాద్ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శామీర్‌పేట పెద్ద చెరువు కట్టమైసమ్మ జాతర ఘనంగ జరిగింది. సోమవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామం తరపున శ్రీకట్టమైసమ్మ అమ్మవారి జాతరను నిర్వహించారు. కట్టమైసమ్మ పండుగ సందర్భంగ అలియాబాద్ గ్రామానికి చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ జాతరలో భాగంగ కట్టమైసమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద భవిష్యవాణి (రంగం) కార్యక్రమం, పోతరాజు గావ్ పట్టె కార్యక్రమం, సర్వ గంప ఊరేగింపు, గంగ తెప్ప ఊరేగింపు కార్యక్రమాలను నిర్వహించారు. శామీర్‌పేట పెద్ద చెరువు కట్ట మైసమ్మ పండుగ సందర్భంగ అమ్మవారికి బోనాలు కూడ ఆ గ్రామ ప్రజలు చేసి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పలువురు భక్తులు, ఆ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



శామీర్‌పేట పెద్ద చెరువు కట్టమైసమ్మ జాతర సందర్భంగ గంగ తెప్ప ఊరేగింపు జరిగిన దృశ్యం, పాల్గొన్న భక్తజనం

## మార్షల్ ఆర్ట్స్‌లో చిన్నారి జ్ఞానతేజకు గోల్డ్ మెడల్

**షాబాద్, మే 20, ప్రభాతవార్త :** మండల పరిధిలోని లక్ష్మారావుగూడ గ్రామానికి చెందిన మేకల జ్ఞానతేజ మొయినాబాద్ మండలం కాకతీయ హైస్కూల్‌లో 2వ తరగతి చదువుతుంది. చదువుతోపాటు గ్లోయింగ్ సోతకన్ కరాటే అకాడమిలో శిక్షణ పొందుతుంది. సోమవారం గోవాలో జరిగిన ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్ ఛాంపియన్ షిప్‌లో గోల్డ్ మెడల్ సాధించడంతో పాఠశాల ప్రిన్సిపాల్‌తో పాటు కరాటే మాస్టర్ సియాన్.కె.సుధాకర్, తల్లిదండ్రులు మేకల విజయ్‌కుమార్, మేకల శ్రీనివాస్, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఆసక్తి ఉన్న వాటికి అనుగుణంగా వారి అభిరుచిని బట్టి ప్రత్యేక శిక్షణ ఇచ్చి పోటీల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలన్నారు.



గోల్డ్ మెడల్ అందుకుంటున్న జ్ఞానతేజ

## ఆకట్టుకున్న వీధి నాటకం

**షాబాద్, మే 20, ప్రభాతవార్త :** కంప్యూటర్ యుగంలో గ్రామాల్లో నేటికి వీధి నాటకాలతో ప్రజలను కనువిందు చేయడం ఎంతో అభినందనీయం. మండల పరిధిలోని బోడంపహాడ్ గ్రామంలో శ్రీపోతులూరి వీరబ్రహ్మంగారి చరిత్ర వీధి నాటకాన్ని నిర్వహించారు. ఈ నాటకాన్ని నేర్పించిన పంతులు నర్సింహ్మారెడ్డి, అంజయ్య వివిధ వేషాధారణలు బ్రహ్మంగారు. శివకోటయ్య, గోవిందమ్మ, ప్రమదాంభ, పరిపూర్ణాచారి, సిద్ధయ్య వివిధ వేశాల్లో నాటకాన్ని ప్రదర్శించారు. ఆ వీధి నాటకం చూడటానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు అధికసంఖ్యలో తరలివచ్చారు.



నిరంజన్ రెడ్డికి ఆహ్వానపత్రిక అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలి

**ఆదిభట్ల మే20,ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోచారం గ్రామంలో కొలువైన శ్రీశ్రీ లక్ష్మీ నరసింహ బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.ఎంతో అట్టహాసంగా జరిగే బ్రహ్మోత్సవాలకు ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డిని ఆహ్వానించారు.మరి నిరంజన్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ బ్రహ్మోత్సవాలకు హాజరై పూజలో పాల్గొని స్వామి వారి కృపలో పాత్రులు అవుతానని తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ నిరంజన్ రెడ్డిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ నరేష్ యాదవ్ ,ఆలయ కమిటీ సభ్యులు ,గ్రామస్తులు,పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో భారీ నష్టం

**ఆదిభట్ల మే20,ప్రభాతవార్త :** రాష్ట్రంలో గత వారం రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాల వల్ల పంటలకు భారీ నష్టం చేకూరింది.సరిగ్గా కోతల సమయంలో వర్షాలు పడడం వల్ల వరి రైతులు తీవ్రంగా నష్టపోయారు. సాగు సమయానికి రాని వర్షాలు పంటలు చేతికి వచ్చే సమయంలో వర్షాలు వచ్చి అన్నదాతలకు కన్నీళ్లకు కారణమవుతున్నాయి. కొన్ని చోట్ల వడగండ్ల వానలతో రాష్ట్రంలోని చాలా పంటలు దెబ్బతిన్నాయి.ముఖ్యంగా వరి రైతులకు మామిడికాయ సాగు రైతులకు పెద్ద ఎత్తున నష్టం జరిగింది.ఇంత జరుగుతున్న ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం ఇవ్వలేదని రైతులు వాపోతున్నారు.ప్రభుత్వాలు పరిహారాలు ప్రకటిస్తున్న అవి పూర్తిస్థాయిలో రైతులకు అందడం లేదని వాదన బలంగా వినిపిస్తుంది.పంటలలో మూడవ వంతు కంటే ఎక్కువ నష్టపోతున్న అర్హులు అని చెప్పడం ఆలోపు నష్టపోయిన వారికి ఎటువంటి సహాయం అందడం లేదని రైతులు గోస వెళ్లబడుతున్నారు. వీటికి తోడు ప్రస్తుతం పంటలకు బీమాలు ఏమి అమలులో లేవు కాబట్టి ప్రభుత్వం జోక్యం చేసుకొని వీలైనంత సహాయం అందించగలరని రైతులు ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నారు.

## యాచారం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్



ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక పత్రం అందుకుంటున్న శ్రీకాంత్, నరసింహులు

**యాచారం మే20,ప్రభాతవార్త :** యాచారం మండలం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కొండాపురం శ్రీకాంత్ ,కార్యదర్శిగా సబావట్ నరసింహాలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినటున్ల ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు.సోమవారం యాచారం మండలం నందవనపర్తి గ్రామానికి చెందిన కొండాపురం శ్రీకాంత్ సభావత్ నరసింహాలను మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఎమ్మెల్యే చేతుల మీదుగా మాజీ ఎంపిపి రాచరన్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రమాణ పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ...చిత్తశుద్ధితో పనిచేసే వారికి కాంగ్రెస్ పార్టీలో ఎప్పటిక ప్రాధాన్యత ఉంటుందని గుర్తు చేశారు.సమన్వయంతో సమిష్టిగా పనిచేయాలని సూచన చేశారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందేలా పనిచేయాలన్నారు.అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మోటే శ్రీశైలం, మాజీ ఎంపిటిసి కొంగరి యాదగిరి,మండల బిసి సెల్ ఉపాధ్యక్షుడు శివలింగాచారి,మాజీ ఉప సర్పంచ్ నెర్రె భాష,గ్రామశాఖ అధ్యక్షుడు నెర్రె శ్రీశైలం,ముచ్చర్ల యాదగిరి పంది సుధాకర్,కొంగరి చంటి ,పంది మహేష్,నరేందర్ నాయక్,సాయికిరణ్,గుండపల్లి లడ్డు, కందికంటి బన్నీ ,ముక్తాల శివ గౌడ్,తెలుగుమల్ల కార్తీక్,సభావత్ హరి, జగన్ లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మిత్రుల ఆర్థికసాయం



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న పూర్వవిద్యార్థులు

**ఘట్‌కేసర్, మే 20, ప్రభాతవార్త:** అనారోగ్యంతో మృతిచెందిన వ్యక్తికి తన పాఠశాల మిత్రులు ఆర్థికసాయం అందించారు. ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 1996-97 బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థి ఎస్‌కె.సంథాని ఇటీవల అనారోగ్యంతో చనిపోయాడు. ఆయన కుటుంబానికి సాయం చేయాలని మిత్రులు 40 మంది దాకా కలిసి నిధుల సేకరణ చేసి అందజేశారు. మృతుడు సంథాని కుటుంబాన్ని సోమవారం సాయంత్రం పరామర్శించిన పూర్వవిద్యార్థులు రూ. 63,600లు ఆర్థికసాయంగా అందించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో బర్ల రాధాకృష్ణ, రఘునాథ్, పవన్‌కుమార్, బోయపల్లి రాజేశ్వర్‌రెడ్డి, రాగుల నరేందర్, బొక్క కృష్ణారెడ్డి, నక్క ముత్యంస్వామి, కదుపొల్ల రాజు, మార్టిన్, ఆనంద్, చందర్‌సింగ్, మామిళ్ల యాదగిరి, శ్రీనివాస్, నర్సింహ్మారెడ్డి, ఎం.బలరాం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఘట్‌కేసర్, మే 20, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ది ఘట్‌కేసర్ మోడల్ హైస్కూల్ 1998-99 బ్యాచ్ పదవతరగతి విద్యార్థులు రజితోత్సవం వేడుకలు జరుపుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత స్కూల్ పూర్వవిద్యార్థులందరూ ఒక చోట కలుసుకొని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. స్కూల్ కరస్పాండెంట్ రాజశ్రీతో పాటు ఉపాధ్యాయులను శాలువా, పూలదండతో సన్మానించి ఆశీస్సులు పొందారు. స్కూల్‌లో నేర్చుకున్న విద్యాబుద్దులు, ఆటలు, పాటలు, ఆనాటి స్మృతులను పూర్వవిద్యార్థులు నెమరువేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు.




ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కరస్పాండెంట్ రాజశ్రీ, పూర్వవిద్యార్థులు

## రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు సేవలు అభినందనీయం

### మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మన్, జడ్పీటిసి ఉప్పల వెంకటేష్

**కడ్తాల్,మే 20 ప్రభాతవార్త :** కల్వకుర్తి నియోజకవర్గంలో గత మూడు సంవత్సరాలుగా రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కొనసాగుతున్న సేవలు ఎంతో మంది బీదవారికి ఉపయోగపడుతున్నాయని ట్రస్టు ఆధ్వర్యంలో చేస్తున్న సేవలను మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మన్, తలకొండపల్లి జడ్పీటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్త కొనియాడారు. సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ఉప్పల వెంకటేష్‌గుప్తా, మహబూబ్‌నగర్ డిసిసిబి డైరెక్టర్, ఆమన్‌గల్, కడ్తాల్ సింగిల్ విండో ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, తలకొంపల్లి మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్యలతో కలిసి సందర్శించారు. అక్కడే భోజనం చేసిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆకలితో అలమటించే వారికోసం తానున్నాననే భరోసానిస్తూ ప్రతిరోజు మధ్యాహ్నంవేళలో వందలాది మందికి అన్నదానం చేస్తున్న రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్‌ను ఆయన అభినందించారు. సేవయే పరమార్థంగా భావించి తన సంపాదనలో కొంతభాగం పేదలకు నేనున్నానని భరోసానిస్తూ ఆపదలో ఆదుకుంటున్నారన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతి మానవుడు తాను తన కుటుంబం బాగుండాలని చూసారే తప్ప సమాజం గురించి ఆలోచన చేయారన్నారు. అలాంటిది జడ్పీటిసి దశరథ్ నాయక్ మంచి ఆలోచనతో తాను సంపాదించిన దాంట్లో కొంతభాగం పేదవారికి ఖర్చు చేయడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ట్రస్టు ద్వారా ఇవే కాకుండా అనేక సేవలు చేస్తున్న దశరథ్ నాయక్ సేవలను నిరుపేదలు ఉపయోగించుకుని బాగుపడాలని కోరారు. ఆయన వెంట పిఎసిఎస్ డైరెక్టర్ శేఖర్, మాడుగుల డైరెక్టర్ రాజవర్ధన్‌రెడ్డి, శ్రీను, బుచ్చిబాబు పాల్గొన్నారు.

## సమయ పాలన పాటించని వ్యవసాయ అధికారి, సిబ్బంది !

### కార్యాలయాలకు చేరుకొని తిరిగి వెళ్తున్న రైతులు



వ్యవసాయశాఖ కార్యాలయంలో సిబ్బంది రాకపోవడంతో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్న దృశ్యం

**కడ్తాల్, మే 20 ప్రభాతవార్త :** ప్రస్తుత యాసంగిలో రైతులు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధరతోపాటు ప్రతి గింజలు కొంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి జిల్లా కలెక్టర్ వరకు చెబుతున్న మాటలు పత్రికలకే పరిమితమవుతున్నాయి. స్థానికంగా మండలానికి చెందిన అధికారులు సమయ పాలన పాటించకపోవడంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామంటున్నారు.సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయానికి ఉదయం 11 గం.ల ప్రాంతంలో రైతులు చేరుకున్నారు. ఆ సమయంలో కార్యాలయంలో ఏఓ లేక ఖాళీ కుర్చీ దర్శనమిచ్చింది. సిబ్బంది కూడా ఎవరు అందుబాటులో లేకపోవడంతో రైతులు ఆందోళన చెందారు. యాసంగి సీజన్‌లో రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని అధికారులు చెబుతున్న ఇక్క అమలు జరగడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలిస్తే మండల వ్యవసాయ అధికారుల నుంచి రాయించుకుని రావాలని కొనుగోలు కేంద్రాల వద్ద సిబ్బంది చెబుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. తీరా కార్యాలయానికి వెళ్తే అధికారులు ఎవరు అందుబాటులో ఉండడం లేదని రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం వ్యవసాయ కార్యాలయానికి జనుముల కోసం పలువురు రైతులు జిరాక్స్ కాపీలు తీసుకొచ్చిన అధికారులు లేకపోవడంతో చేసేది లేక వెనుదిరిగి వెళ్తున్నామని తెలిపారు. పై విషయమై పలువురు రైతులు డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగిల్‌విండో ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా దృష్టికి తీసుకెళ్లగా ఈ విషయమై జిల్లా వ్యవసాయ అధికారికి కడ్తాల్ ఏఓ కార్యాలయం గురించి ఫిర్యాదు చేశామన్నారు. ఇప్పటికైనా మండల వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి సకాలంలో సలహాలు, సూచనలు అందించాలని ఆయన కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పూర్వ విద్యార్థులు కలుసుకున్న దృశ్యం

**కొత్తూర్, మే 20, ప్రభాతవార్త :** సృష్టిలో బలమైన బంధం స్నేహమని కొత్తూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు అన్నారు. కొత్తూర్ ఉమ్మడి మండలంలోని కోకో ప్లమ్ రిసార్ట్స్‌లో సోమవారం 2002-2003విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సరస్వతి పూజలో భాగంగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. ఆ తర్వాత వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన చిన్ననాటి స్నేహితులంతా ఒకచోట చేరి సందడి చేశారు. గత అనుభూతులను నెమరు వేసుకుంటూ సంతోషంగా గడిపారు. అనంతరం స్థానిక ఆవరణలో మొక్కలు నాటారు. తమ మధ్య లేని స్నేహితులను, గురువులను గుర్తు చేసుకుంటూ మౌనం పాటించారు. రానున్న విద్యా సంవత్సరంలో తాము చదివిన పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణపై చర్యలు తీసుకోవాలి : ఎస్బీ గుల్షన్

**కొడంగల్,మే 20ప్రభాతవార్త** ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎంఐఎం తాలూకా అద్యక్షులు ఎస్బీ. గుల్షన్ డిమాండ్ చేశారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు విద్యను వ్యాపారంగా మార్చేందుకు ప్రతి సంవత్సరం పుట్టగొడుగుల్లా ప్రైవేట్ పాఠశాలలు పుట్టుకొస్తున్నాయని అన్నారు.కొడంగల్ నియోజకవర్గంలో కొత్త కొత్త పేర్లతో స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నా కనీస సౌకర్యాలు లేకున్నా ముక్కుపిండి ఫీజులు వసూలు చేస్తారని అన్నారు.ఇంతకు ముందు పాఠశాలల్లో చదువుకున్న పిల్లలను తల్లిదండ్రులు కొత్త స్కూల్స్‌లో వేయడంతో పిల్లల చదువుకు ఆటంకం కలుగుతుంది.ఒకే పాఠశాలల్లో పిల్లలను చదివించడంతో వారి విద్యాభ్యాసం బాగా జరుగు తుంది. కాని కొత్త కొత్త పేర్లతో ఏర్పాటు చేస్తున్న స్కూల్స్‌తో కేవలం ఫీజుల దోపిడి జరుగుతుంది.తల్లిదండ్రులు అలోచించి తమ పిల్లల భవిష్య త్ కోసం ఒకే స్కూల్‌లో చదివిస్తే బాగుంటుంది ఇలాంటి కొత్త కొత్త స్కూ ల్‌లను చూసి మోసపోవద్దని తెలిపారు.అనుభవం గల ఉపాధ్యాయులు పిల్లలను విద్యభివృద్దిలో తీర్చిదిద్దెందుకు అవకాశం ఉంటందని అన్నారు.

## కొత్తూర్‌లో యువకుడు అదృశ్యం

**కొత్తూర్, మే 20, ప్రభాతవార్త :** కొత్తూర్ పురపాలిక కేంద్రంలో నివాసముంటున్న ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఊర్మిళాదేవి, ఉదయభాను సింగ్ల కుమారుడు 34ఏళ్ల గత శనివారం సాయంత్రం నుండి కనిపించడం లేదని అతని తల్లి ఊర్మిళాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 18న సాయంత్రం 5గంటల ప్రాంతంలో ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోవడంతో చుట్టుపక్కల వెతికిన ప్రయోజనం లేదు. దీంతో అతని తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇతని వివరాలు ఎవరికైన తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.



పోచారం మున్సిపల్ యంనంపేట్ శ్రీ రంగనాథ స్వామి దేవాలయ బ్రహోత్సవాల్లో భాగంగా పూజలు చేస్తున్న భక్తులు

## ఘనంగా ఆలయ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం

**ఘట్‌కేసర్ రూరల్, మే 20, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ యంనంపేట్‌లోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయ బ్రహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వామి వారి 16 వ వార్షిక బ్రహోత్సవాల కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున సేవా కాలం, సహస్రనామార్చన, బాలభోగం, ఆరగింపు, తీర్థప్రసాదగోష్టి పూజలు చేశారు. అనంతరం ఆలయ ధ్వజస్థంభం వద్ద ధ్వజారోహణ, గరుడముద్ద బలిహరణం, ప్రసాద వితరణ, హోమం, భేరిపూజ, దేవతాహ్వానం, స్వామి వారి ఎదురుకోళ్ల సేవ, ఆరగింపు ప్రసాద వినియోగం వంటి పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆలయ బ్రహోత్సవాలను ఆలయ కమిషనర్ ఎల్. భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. స్వామివారి బ్రహోత్సవాలకు విచ్చేసిన భక్తులకు నిర్వహకులు అన్నదానం చేశారు.

## ప్రపంచమంతా భారతదేశం వైపు చూస్తోంది

### -ఉత్తర అమెరికా తెలుగు సంఘం అధ్యక్షుడు నూతి బాపయ్యచౌదరి

**చిక్కడపల్లి, మే 20 ప్రభాతవార్త:** మల్టీ స్కిల్స్ ఉన్నవారు మాత్రమే ఏ రంగంలోనైనా రాణిస్తారని ఉత్తర అమెరికా తెలుగు సంఘం(నాట్స్) అధ్యక్షుడు నూతి బాపయ్యచౌదరి అన్నారు. సోమవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని ఉత్తర అమెరికా తెలుగు సంఘ సహకారంతో అవని ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, 29 ఏళ్లుగా కంప్యూటర్ రంగంలో పని చేస్తున్నానన్నారు. డిజిటల్ యుగంలో టెక్నాలజీ లేకుండా ఏరంగం అభివృద్ధి సాధించదని, అన్ని దేశాలు భారతదేశంవైపు చూస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా కంప్యూటర్ కోర్సులను పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాట్స్ డెల్లాస్ కోఆర్డినేటర్ రవి తాండ్ర, రామనంద తీర్థ గ్రామీణ విశ్వవిద్యాలయం పూర్వ డైరెక్టర్ ప్రొ. కిషోర్‌రెడ్డి, స్పర్శ ఫౌండేషన్ సీఈఓ పంచముఖి, సీనియర్ పాత్రికేయులు వీరయ్య, తెలంగాణ బుక్ ట్రస్ట్ కార్యదర్శి కోయ చంద్రమోహన్, ఏఐటియుసి నాయకులు బాలకాశి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అలిశెట్టి ప్రభాకర్ కవిత పుస్తకాన్ని ఆవిష్కరించారు.

## తెలుగు సంస్కృతికి నిలువెత్తు నిదర్శనం ఘంటసాల

**చిక్కడపల్లి, మే 20 ప్రభాతవార్త :** తెలుగు పాట, భాష, సంస్కృతికి నిదర్శనం అమర గాయకుడు ఘంటసాల అని ప్రముఖ గాయకుడు, స్వర కిన్నెర చింతలపూడి త్రినాథరావు అన్నారు. సోమవారం చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గానసభలోని కళావేంకట దీక్షితులు కళావేదికలో జిపి ఆర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.నాగేంద్రరావు, జి.శ్రీనివాసనాయుడు సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ గాయనీ అచ్యుతకు ఆత్మీయ సత్కారం 'మధుర గానామృత' బిరుదును అందించి గౌరవించారు. త్రినాథరావు మాట్లాడుతూ మాట్లాడుతూ తెలుగు సంస్కృతికి నిలువెత్తు నిదర్శనం ఘంటసాల అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయనీ గాయకుడు గంటి రామకృష్ణ, గంటి శైలజ, గాయకుడు, కళాభిమాని కృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రముఖ గాయకుడు బాపిరాజు కరవొకే సహకారంతో గాయనీ గాయకులు జి.శ్రీనివాస నాయుడు, ఆర్.జ్యోతి, రజనీ,అనిత, అచ్యుత సుబ్బిరెడ్డి, వెంకటేశ్వర రావు, వేణుగోపాల చారి, కృష్ణమూర్తి, నాగరాజు పాడిన పాటలు అందరిని అలరించాయి.

## వచ్చే నెల 9న బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం

**కంటోన్మెంట్, మే 20 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధిగాంచిన బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం వచ్చే నెల 9న భారీ ఎత్తున నిర్వహించనున్న సందర్భంగా ఆలయ చైర్మన్ సాయిబాబాగౌడ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వెస్ట్ మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో ఆలయ పండితులు ఎమ్మెల్యే తలసానిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనంచేసి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శేషుకుమారి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి సోదరుడిని కలిసిన శ్రీగణేష్

**కంటోన్మెంట్, మే 20 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి ఎన్.శ్రీగణేష్ సిఎం రేవంత్‌రెడ్డి సోదరుడు క్రిష్ణారెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.ఇటీవల జరిగిన కంటోన్మెంట్ అసెంబ్లీ ఉపఎన్నికల్లో తనవిజయానికి అన్నివిధాలా సహాయ సహకారాలు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపినట్లు శ్రీగణేష్ చెప్పారు.

## ఎన్టీఆర్ జయంతిని ఘనంగా నిర్వహించుకుందాం

### టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు సాయిబాబా

**ముషీరాబాద్, మే 20, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతిని సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించుకుందామని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా పిలుపునిచ్చారు. సోమవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 28న ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా ఉదయం 8.30 నిమిషాలకు ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తారని తెలిపారు. అనంతరం రాష్ట్రపార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పిస్తారని, అదేవిధంగా ఉదయం 10.30 నిమిషాలకు దోమలగూడలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తామని అన్నారు. అదేరోజు టిడిపి నాయకులు నియోజకవర్గాలలో, డివిజన్లలో ఎన్టీఆర్‌కు నివాళులర్పించి,సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.సమావేశంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, పరశురామ్, ఎస్.భానుప్రకాష్, కిరణ్, రాజు పాల్గొన్నారు.

## సోసైటీ డైరక్టర్ ధర్మారెడ్డి బకాయి తీర్చలేదు: చైర్మన్

**ఘట్‌కేసర్, మే 20, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘంలో డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి ఋణం తీసుకొని చెల్లించకుండా అనవసర ఆరోపణలు చేస్తున్నారని సోసైటీ చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సోసైటీలో నలుగురు డైరక్టర్లు గ్యార వెంకటేష్, వొంగూరి లక్ష్మమ్మ, గోపు బాల్‌రాజ్, చందుపట్ల ధర్మారెడ్డిలు ఋణం తీసుకొని బకాయి పడటంతో నోటీసులు జారీ చేయగా ముగ్గురు డైరక్టర్లు మొత్తం బకాయి చెల్లించారని తెలిపారు. డైరక్టర్ ధర్మారెడ్డి రూ.4,99,900లు బకాయి ఉండగా నోటీసు ఇవ్వడంతో లక్ష రుపాయలు చెల్లించారని, ఇంకా రూ.3,99,000లు సోసైటీకి బకాయి ఉండటంతోనే డిఫాల్టర్ అయ్యాడని చైర్మన్ రాంరెడ్డి పేర్కొన్నారు.

## గ్రామదేవతల ఆలయాల పున:నిర్మాణానికి దాతల విరాళాలు



ఆలయం నిర్మాణానికి విరాళం అందజేస్తున్న దాతలు

**కొత్తూర్, మే 20, ప్రభాతవార్త :** కొత్తూర్ మున్సిపల్ కేంద్రంలో పున:నిర్మిస్తున్న గ్రామ దేవతల ఆలయాలకు వీరమోని కుటుంబ సభ్యులు వీరమోని అంజయ్య, వీరమోని నరసింహ, వీరమోని సత్యనారాయణ, వీరమోని యాదయ్య సోదరుల కుమారులు విరాళంగా రూ.1లక్ష40వేలను అందజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్, కడెంపల్లి సదానందగౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు వీరమోని దేవేందర్, జాండగూడెం సుదర్శన్‌గౌడ్, మాదారం నర్సింలు, అనితశ్రీనివాస్, బ్యాగరి యాదయ్య, సోమ్లానాయక్,ఎంపీటీసీ కృష్ణ పాల్గొన్నారు.

## ఓయూలో స్విమ్మింగ్‌పూల్ ప్రారంభం

**తార్నాక, మే 20 ప్రభాతవార్త :**

ఉస్మానియా యూనివర్సిటీలో ప్రతి సంవత్సరం మార్చ్ నెలలో ప్రారంభమయ్యే స్విమ్మింగ్‌పూల్ ఈ సంవత్స రం అధికారుల నిర్లక్ష్యంగా కారణంగా మేనెలాకరుకు ప్రారంభమైంది. సోమ వారం ఒ.యూ ఫిజికల్ ఎడ్యూకేషన్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. సత్యనారా యణ, ఫిజికల్ ఎడ్యూకేషన్ డైరెక్టర్ ప్రొ.రాజేష్ కుమార్‌తో కలిసి స్విమ్మింగ్‌పూల్‌ను ప్రారంభించారు. ప్రతి సంవత్సరం ఒ.యూ విధ్యార్థు లకు ఉచితంగా స్విమ్మింగ్ చేసుకోవడానికి అనుమతి నిస్తారు. బయటి వారికి కూడా ఫీజు తీసుకొని స్విమ్మింగ్ చేసుకోవడానికి అనుమతి నిస్తారు. దీంతో ఒ.యూకు ఆదాయం వస్తుంది. స్విమ్మింగ్‌పూల్‌కు జరిగిన చిన్నపాటి మరమ్మతు పనులు చేయించడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో మూడు నెలలు ఆలస్యంగా స్విమ్మింగ్ పూల్ ప్రారంభమైంది. ప్రారంభం రోజే యునివర్సిటీ విధ్యార్థుల కంటే బయటి వారే ఎక్కువ కనిపించారు. ఎట్టకేలకు స్విమ్మింగ్‌పూల్ ప్రారంభం కావడంపట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వృద్ధుడు అదృశ్యం

**జగద్గిరిగుట్ట, మే 20, ప్రభాతవార్త :**

ఏనుపుల అంజయ్య (60) అదృశ్యమైన ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సబ్ ఇన్‌స్పెక్టర్ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం... అంజయ్య భార్య, కుమా రుడు మధుతో కలిసి సంజయ్‌పురి కాలనీ జగద్గిరిగుట్ట ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. అంజయ్య జిహెచ్‌ఎంసిలో పారిశుధ్య కార్మికుడుగా పని చేస్తున్నాడు. ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో కుమా రుడు మధు బయటికి వెళ్లాడు. ఆ సమయంలో వాళ్ల అమ్మా నాన్న ఇద్దరు ఇంట్లోనే ఉన్నారు. సుమారు సాయంత్రం 4 గంటల సమయంలో అమ్మ వాష్‌రూమ్‌కి వెళ్లి వచ్చేసరికి అంజయ్య కనిపించలేదని వెంటనే కుమారుడికి ఫోన్ చేసి సమాచారం ఇవ్వగా మధు వచ్చి చుట్టుపక్కల వెతికినా ఆచూకీ దొరకలేదు. అంజయ్య దగ్గర ఫోన్ కూడా లేదు. ఆయన ఆరోగ్యం, మానసిక స్థితి బాగాలేదని పోలీసులకు సమాచారం అందజేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## 22న భాగ్యరెడ్డి వర్మ జయంతి

**సైఫాబాద్, మే 20 ప్రభాతవార్త:** తెలంగాణ దళిత జన వైతాళికులు, సంఘ సంస్కర్త మాదరి భాగ్యరెడ్డివర్మ 136 జయంతి ఉత్సవాలను ఈనెల 22వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు ఛాదర్‌ఘట్‌లోని ఆది హిందూ భవన్‌లో నిర్వహిస్తున్నారు. ఆది హిందూ సోషల్ సర్వీస్ లీగ్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు జరుగుతాయి. సోమవారం లీగ్ అధ్యక్షుడు రాహుల్ అమ్‌లోక్‌శాస్త్రి, ప్రధాన కార్యదర్శి ఎం.అజయ్‌గౌతమ్, మేనేజింగ్ ట్రస్టీ బి.ఎన్ .జ్ఞానప్రకాష్, వైస్-ప్రెసిడెంట్ డి.బాలనర్సింహా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈజయంతి ఉత్సవాలను అధికారికంగా జరపడానికి జీవోను జారీ చేయడం జరిగిందన్నారు. సాంఘీక సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాల యంలో 22న ఉదయం భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారని, తెలంగాణలోని అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల్లోనూ జరుగుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ. పి.లక్ష్మీనారాయణ, గౌరవ అతిథులుగా పత్రికా సంపాదకులు సతీష్‌చందర్, ప్రముఖ కవి, గాయకుడు జయరాజ్, అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఆచార్యులు ప్రొ. ఇ.సుధారాణి, ప్రముఖ చరిత్రకారులు డా. సంగిశెట్టి శ్రీనివాస్, గనుమల జ్ఞానేశ్వర్ పాల్గొంటారని వారు వివరించారు.

## అమ్మవారికి జలాభిషేకం

**కంటోన్మెంట్, మే 20 ప్రభాతవార్త:** ప్రజలు చల్లంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. కంటోన్మెంట్ 1వ వార్డు బోయిన్‌పల్లి చిన్నతోకట్ట శివలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో చిన్నపిల్లలకు ఎలాంటి ఆపదలు రాకుండా చూడాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సర్వ ఇత్తడి బిందెలతో అమ్మవారికి జలాభిషేకం చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో అలయ కమిటీ సభ్యులు అశోక్‌కుమార్, జయప్రకాశ్, వరప్రసాద్, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

## 35వేల రూపాయల లంచం తీసుకుంటూ ఏసిబికి చిక్కిన గ్రామపంచాయతీ సెక్రటరీ, కారోబార్

**శంషాబాద్, మే20,ప్రభాతవార్త :** ఏసిబీ అధికారులు జరిపిన దాడిలో శంషాబాద్ మండలం లోని నానాజీపూర్ గ్రామ కార్యదర్శి మాదిరెడ్డి రాధికారెడ్డి, కారాబార్ బాలరాజు 35 వేల రూపాయల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండ్‌గా పట్టుబడ్డారు. ఈ సంఘటన సోమవారం శంషాబాద్ మండలంలోచోటు చేసుకుంది. పాతబస్తీలోని యాకత్‌పుర ప్రాంతానికి చెందిన బర్కత్ అలీ నానాజీపూర్ గ్రామంలో 500 చదరపు గజాల ప్లాటును ఖరీదు చేశారు. ఆ ప్లాటుకు ప్రహరీ గోడతోపాటు ఒగది నిర్మాణానికి అనుమతి కోసం పంచాయతీ కార్యదర్శులను సంప్రదించగా 60 వేల రూపాయల లంచం డిమాండ్ చేశారు. డబ్బులు ఇచ్చే వరకు నిర్మాణం చేపట్టకూడదని పనులను నిలిపివేశారు. దీంతో అతడు పంచాయతీ కారోబార్‌ను సంప్రదించగా 50 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. ఎట్టకేలకు 35 వేల రూపాయలు ఇచ్చేందుకు ఒప్పం దం కుదిరింది. దీంతో బర్కత్ అలీ ఏసిబీ అధికారులను సంప్రదించాడు. సోమవారం ఉదయం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కారోబార్ బాలరాజు డబ్బులు తీసుకుంటూ ఉండగా ఏసిబీ అదికారులు రెడ్ హ్యాండుగా పట్టుకున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అవినీతి నిరోధక శాఖ డిఎస్పీ ఆధ్వర్యంలో దాడి చేసి ఇద్దరు నిందితులను రెడ్ హ్యాండ్‌గా పట్టుకున్నారు. కేవలం మూడు నెలల వ్యవధిలో శంషాబాద్ మండలంలో ఇద్దరు గ్రామపం చాయతీ కార్యదర్శులు కారోబార్‌లు అవినీతి అధికారులకు చిక్కడం సంచలనంగా మారింది. మూడు నెలల క్రితం నర్కుడ గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నరసింహ,పంచాయతీ కారోబార్ నాగరాజు పట్టుబ డ్డారు. నానాజీ పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలోని ఇతర రికార్డులను కూడా అధికారులు పరిశీలించారు.



పట్టుబడ్డ గ్రామ సెక్రటరీ మాదిరెడ్డి రాధికారెడ్డి, కారోబార్ బాలరాజు

**NOTICE**

**BHARAT PETROLEUM CORPORATION LIMITED (BPCL),** a Company incorporated under the Indian Companies Act 1913 is intending to take on lease the vacant land admeasuring 1437.19 Square Metres in Survey No. 134/A2, Mohammad Nagar Village, Kandukur Mandal, Ranga Reddy District. Telangana State.

**North:** Main Road (Hyderabad to Srisailam Road),
**South:** Owner's remaining land in Survey No. 134/A2,
**East:** Owner's remaining land in Survey No. 134/A2,
**West:** Owner's remaining land in Survey No.134/A2

from its owner and title holders Mrs. Surabhi Padma, W/o. Surabi Vishnu Vardhan Rao, for a period of 30 years. If any person other than Mrs. Surabhi Padma is having any right or claim in any manner over the said property, the same may be intimated to BPCL at the following address within 7 days from today:

Territory Manager (Retail), Hyderabad Bharat Petroleum Corporation Limited, Hyderabad Territory Office, Post Bag No.4. PO HCL, Food Corporation of India Road. Cherlapally. Hyderabad-500051.

**Sd/- Narsimha Reddy Vakiti**
M.A., LL.B., **Advocate**
H.No.4-12-89/5, Arunodaya Nagar, Road No.6, Bhagyalatha Colony, Vanasthalipuram, Hyderabad - 07

## పాలిసెట్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**సంగారెడ్డి టౌన్, 20, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో పాలిసెట్-2024 నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సంగారెడ్డి సమన్వయకర్త డాక్టర్ ఎం శ్రీనివాసులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు పాలిటెక్నిక్‌లో 3 సంవత్సరాల ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులతో పాటు వ్యవసాయ డిప్లొమా, వెటర్నటీ డిప్లొమాలో ప్రవేశాల కొరకు ఈ నెల 24న జరిగే పాలీసెట్ పరీక్షల కొరకు సంగారెడ్డి పట్టణంలో ఏర్పాటు చేసిన 7 పరీక్షా కేంద్రాల్లో 2420 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఉదయం 9.3 గంటల లోపు చేరుకోవాలని, పరీక్ష కేంద్రంలోకి 10 గంటల నుంచి అనుమతిస్తారన్నారు. 11 గంటల తరువాత ఒక్క నిమిషయం ఆలస్యమైనా అనుమతించడం జరగదని తేల్చి చెప్పారు. డౌన్‌లోడ్ చేసు కున్న హాల్ టికెట్‌పై ఫోటో ప్రింట్ కాని వారు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో అతికించుకుని గెజిటెడ్ అధికా రితో ధృవీకరించుకుని రావాలన్నారు. హాల్‌టికెట్, హెబ్‌బి పెన్సిల్, బ్లూ లేదా బ్లాక్ పాయింట్ పెన్, ఎరేజర్ తెచ్చుకోవాలని విద్యార్థులకు శ్రీనివాసులు పేర్కొన్నారు.

## జంటనగరాల్లో శబ్ద, వాయి కాలుష్యాన్ని నివారించాలి

**సైఫాబాద్, మే 20 ప్రభాతవార్త:** జంటనగరాల్లో రోజు, రోజుకు శబ్ద కాలుష్యంతోపాటు వాయి కాలుష్యం విపరీతంగా పెరిగిపోతున్నదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో శ్వాస పిల్చుకోవడం కూడా చాలా కష్టంగా ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శబ్ద, వాయి కాలుష్యంను ప్రభుత్వం వీలైనంత త్వరగా నిరోధించకపోతే మరో ఢిల్లీ నగరంలా జంటనగరాలు మారే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. జంటనగరాల్లో నిత్యం లక్షలాది వాహనాలు తిరుగుతున్నాయి ఆ వాహనాల నుంచి విపరీతమైన పోగ రావడం, మరోక ప్రక్క వాహనాల శబ్దంతో జంటనగరాల ప్రజల జీవనానికి తీవ్రంగా ముప్పు ఏర్పడుతున్నది. ఈ వాయి, శబ్ద కాలుష్యంతో ప్రజలు తరుచు ఆసుప త్రుల పాలవుతున్నారు. వాయి కాలుష్యాన్ని, శబ్ద కాలుష్యాన్ని విడుదల చేసు న్న వాహనాలపై రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఏలాంటి చర్యలు తీసుకుంటున్నదో అర్థం కావడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇదిలా ఉండగా జంటనగరాలలోని శివారు ప్రాంతాలలో ఉన్న రసాయన పరిశ్రమలు అర్థరాత్రులలో విషపూరితమైన వ్యర్థ రసాయనాలను విడుదల చేస్తున్నాయని, మరి కొన్ని పరిశ్రమలు మూసి, హుస్సేన్‌సాగర్ నాలల్లో వ్యర్థ రసాయనాలను పోస్తున్నాయని

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి : మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి

**పాపన్నపేట, మే 20, ప్రభాతవార్త:** వరి ధాన్యం కొనుగోలును కొనుగోలు కేంద్రాల్లో వేగవంతంగా జరిగేలా జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి స్థానిక విలేఖరులతో చరవాణిలో మాట్లాడుతూ వర్షాలు కురిసే పరిస్థితులు అధికంగా కానవస్తున్నాయని, అందుకు రైతులు ఆరు గాలం కష్టించి పండించిన వరి ధాన్యం వర్షాలకు తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాల ద్వార కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం కుప్పలు ఎక్కడ పడితే అక్కడే ఉన్నాయని, ప్రభుత్వ వైఫల్యం మూలంగా కొనుగోలులో ఆలస్యం అవుతుండటంతో రైతులు పడరాని పాట్లు పడాల్సి వస్తోందని విచారం వ్యక్తం చేశారు. పండించిన వరి ధాన్యం విక్రయించుకుని తిరిగి పంట సాగుకు సిద్ధం కావాల్సి ఉన్నా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వరి ధాన్యంను సకాలంలో కొనుగోలు చేయకపోవడంతో రైతులు పంటల సాగుకు దూరంగా ఉండాల్సి వస్తోందని విచారం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యంను వెను వెంటనే కొనుగోలు చేసేలా చూడాలి మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి సూచించారు.



అల్లాదుర్గం ఐబి చైరస్తా మీదుగా పట్టపగలే అధిక లోడ్‌తో వెళుతున్న ఇసుక లారీ

## పట్టపగలే జోరుగా ఇసుక అక్రమ రవాణా

### కన్నెత్తి చూడని అధికారులు

**అల్లాదుర్గం, మే 20, ప్రభాతవార్త:** అక్రమ లాభార్జనే ధ్యేయంగా అక్రమార్కులు అక్రమంగా ఇసుకను రవాణా చేస్తూన్నా పట్టించుకునే వారు కరువవడంతో అక్రమార్కుల వ్యాపారం మూడు పువ్వుల ఆరు కాయలుగా యదేశ్చగా కొనసాగుతోంది. మండల కేంద్రమైన అల్లాదుర్గం ఐబి చౌరస్తా గుండా బీర్కూర్ నుంచి అక్రమంగా పట్టపగలే ఇసుకు రవాణా కొనసాగుతోంది. అనునిత్యం అల్లాదుర్గం మీదుగా 2 వందలకు పైగా లారీల్లో ఇసుకు తరలుతున్నట్లు తెలుస్తోంది. పట్టపగలు, జాతీయ రహదారి గుండా జహీరాబాద్, ఝరాసంగం, న్యాల్‌కల్, రాయికోడ్, మొగుడంపల్లి, కర్ణాటకలోని బీదర్ తదితర ప్రాంతాలకు అక్రమంగా ఇసుకు రవాణా అవుతున్నా అధికారులు తమకేం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారంటే పలు అనుమానాలకు తావిస్తోంది. లారీల్లో 30నుంచి 35 టన్నుల కెపాసిటీ ఉండగా అక్రమార్కులు ఏకంగా 70 టన్నులకు పైగా ఇసుకును తరలిస్తున్నట్లు తెలుస్తోంది. అల్లాదుర్గం ఐబి చౌరస్తా గుండా అధిక లోడ్‌తో ఇసుకు లారీలో వందల సంఖ్యలో తరలుతుండటంతో లారీల శబ్దానికి ఐబి చైరస్తాలోని దుకాణదారులు ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది. అధిక లోడ్‌తో వహనాలు నడవరాదని నిబంధనలు ఉన్నా పట్టించుకునే వారు లేకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ ఇసుక రవాణాతో ప్రభుత్వానికి సైతం పన్నులు రావడం లేదని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ప్రజలకు ఇబ్బందులు కల్గిస్తున్న అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాల్సిన అవసరం సంబంధిత అధికారులపై ఉంది.

## సిద్దిపేట, సిరిసిల్ల రైల్వే లైన్ భూసేకరణ వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట నుంచి సిరిసిల్ల రైల్వే లైన్ భూసేకరణ జిల్లాలోని చిన్నకోడూరు, నారాయణరావుపేట మండలాల్లో పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడారు. చిన్నకోడూరు మండలం పెద్దకోడూరు, చిన్నకోడూరు, మాచాపూర్, గంగాపూర్, విఠలాపూర్, నారాయణరావుపటే మండలంలో గుర్రాలగొంది, జక్కాపూర్ గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని అదేశించారు. భూ సేకరణ వేగవంతం చేసి రైల్వే అధికారులకు అప్పగించాలన్నారు. కొన్ని గ్రామాల్లో స్టోన్ బ్లాస్టింగ్ వలన పంట నష్టపోతున్న రైతులు నష్ట పరిహారం అందేకే పనులు జరపాలని రైతులు అడ్డుతగుతులుతున్నారని తెలుపగా త్వరగా నష్ట పరిహారం అందించాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, రైల్వే ప్రాజెక్టు అధికారులు మూర్తి, జనార్ధన్, అర్డీఓ సదానందం, అయా మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించేం దుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అధికారులను అదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఈనెల 24 నుంచి జూన్ 3 వరకు ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణ జరుగుతుందన్నారు. మొదటి సంవత్సరం పరీక్ష సమయం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రెండవ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 నంచి సాయంత్రం 5.30 వరకు నిర్వహించడం జరుగుతుందని తగు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించడానికి అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. విద్యార్థులు పరీక్ష సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. జిల్లాలో 9981 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ప్రథమ సంవత్సరం 5711, ద్వితీయ సంవత్సరం 4270 మంది విద్యార్థులు పరీక్షలలో పాల్గొంటారని వివ రించారు. జిల్లాలో పరీక్షలు రాయడానికి 27 పరీక్ష కేంద్రాలన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సూర్యప్రకాష్, అడిషనల్ డిసిపి రాంచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**సిద్దిపేట రూరల్, మే 20, ప్రభాతవార్త:** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ సలీమ్ మొద్దీన్ బాధిత కుటుంబానికి 1995 బ్యాచ్‌మేంట్ మిత్రులు సోమవారం రూ.లక్ష ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటి అండగా నిలిచారు. జిల్లా కేంద్రంలోని నసీర్‌నగర్‌లో బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చా రూ.లక్ష ఆర్థిక సహాయం అందించారు. బ్యాచ్ అధ్యక్షులు మహ్మద్ పాషా, త్రీటౌన్ ఎస్ఐ విజయ్ భాస్కర్, బ్యాచ్ మెంటు మిత్రులు శ్రీనివాస్‌రావు, నర్సింగరావు, రాజమల్లు, ప్రభాకర్, అనిల్, రాజిరెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఫిర్యాదులు చట్టప్రకారం పరిష్కరించాలి

### జిల్లా ఎస్పీ బాలస్వామి



ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ బాలస్వామి

**మెదక్ మున్సిపాలిటీ, మే20 ప్రభాతవార్త:** ఫిర్యాదుదారుల సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించాలని జిల్లా ఎస్పీ బాలస్వామి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ బాలస్వామి ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్ట ప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హవేళిఘనపూర్ మండలం ఔరంగాబాద్ గ్రామానికి చెందిన చల్ల రాజు అనారోగ్యంతో ఉన్న నన్నునా ఇన్సూరెన్స్ రూ. 5,00,000 కై చంపేస్తామని బెదిరిస్తున్న నా భార్య, నా చిన్న కుమారుడికి తమరు తగు కౌన్సిలింగ్ ఇవ్వడం లేదా పైన తెలిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా చట్టప్రకారం ఫిర్యాదికి తగిన న్యాయం చేయాలని హవేళిఘనపూర్ ఎస్ఐకి సూచించారు. అలాగే శివ్వంపేట మండలం భీమ్లా తండాకి చెందిన కెతావత్ శిరీష తనకు 2021లో భీమ్లా తండాకు చెందిన సంతోష్తఓ వివాహం జరిగిందనిర తమకు ఒక బాబు కూడా ఉన్నాడని, తన ఆరోగ్యం బాగా లేక ప్రస్తుతం తన తల్లి వద్ద ఉంటున్నానని, సంవత్సర కాలం గడుస్తున్నా తనకు భర్త తనిని కాపురానికి తీసు కెళ్లడం లేదని, మార్చి నెలలో నాకు తెలసింది ఏమనగా నా భార్త నాకు తెలియకుండా వేరే అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడని, కావున నాకు, నా బాబుకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా, చట్ట ప్రకారం ఫిర్యాదిరి తగిన న్యాయం చేయాలని శివ్వంపేట ఎస్ఐకి సూచించారు.

# క్వింటాల్‌కు ఐదు వందల బోనస్ చెల్లించాలి

### తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి
### బిఆర్ఎస్ నాయకుల డిమాండ్



తిమ్మారెడ్డిపల్లిలో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**కొండపాక, మే 20, ప్రభాతవార్త** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ తుంగలో తొక్కి తెలంగాణ రైతులను, ప్రజలను మోసం చేస్తుందని మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం కొండపాక మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో అకాల వర్షాలకు తడిసిన వరి ధాన్యాన్ని వైస్ ఎంపిపి దేవి రవీందర్, అనంతుల ప్రశాంత్, మాజీ రైతు బంధు సమితి మండల కో ఆర్డినేటర్ ర్యాగళ్ల దుర్గయ్య, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్‌తో కలిసి అయన పరిశీలించారు. రైతులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని రైతులకు బిఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి ధాన్యం క్వింటాల్‌కు రూ॥ 500 బోనస్ ఇస్తామన్న రేవంత్‌రెడ్డి పార్టీ అధికారంలోకి రాగానే సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని మాట మార్చడం సరైంది కాదన్నారు. ఎన్నికల ముందు సన్న వడ్లు, దొడ్డువడ్లు అని చెప్పలేదన్నారు. అధికారుల, ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల రైతులు పండించిన వరి ధాన్యం వర్షానికి తడిసి పోయిందని మండి పడ్డారు. గత 20 రోజులుగా రోడ్ల మిద ధాన్యం ఉన్న దానిని కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం చేయడం వల్లనే రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ధాన్యం నింపడానిక కనీసం గొనె సంచులు కూడా రైతులకు సరిగా సరఫరా చేయాలనే పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. బేషరతుగా రైతులకు సన్న దొడ్డు ధాన్యం అని చూడకుండా వెంటనేత క్వింటాల్‌కు రూ॥ 500 బోనస్ చేలించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే రైతుల పక్షాన రోడ్లపై వంటా వార్పు కార్యక్రమాలను చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతులు పండించిన ధాన్యానికి బోనస్ ఇస్తామన్న మాటను బోగస్‌గా చేయవద్దని కోరారు. గత నాలుగు రోజులుగా దనలక్ష్మి రైస్ మిల్లు వద్దకు వెళ్ళిన లారీల నుండి ధాన్యం దించుకొక రైతులను ఇబ్బందులకు రైస్ మిల్లు యాజమానులు ఇబ్బందులకు గురి చేస్తున్నరని మండి పడ్డారు. కార్యక్రమంలో కొల సద్గుణ రవి, తాజా మాజీ సర్పంచులు మల్లమారి రవీందర్, ముస్త్యాల కనకయ్య, నాయకులు సున్నం భాస్కర్, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ మెర్గు బాల్‌నర్సయ్య, నర్సింలు, దొమ్మాట చంద్రశేఖర్, భానుచందర్, మల్లేశం, కనకసేన గౌడ్, రాజిరెడ్డి, గౌటి సంపత్ ల్గొన్నారు.

### రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి : వెంకటేషం

**కొహెడ, మే 20, ప్రభాతవార్త:** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయకుండా నిర్లక్ష్యం చేయడం మూలంగానే అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చిన ధాన్యం తడిసిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం అన్నారు. కష్టాల్లో ఉన్న రైతులను అదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్ల వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం బిజెపి పార్టీ మండల శాఖ అధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర ్భంగా అయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ల అధికారులు నిర్లక్ష్యం చేయడం మూలంగానే అకాల వర్షంతో ధాన్యం తడిసిపోయి మొలకెత్తుందన్నారు. తడిసిపోయిన, మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వమే పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర చెల్లించాలన్నారు. కరీంనగర్ ఎంపి బండి సంజయ్ అదేశాల మేరకు మండలంలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల ఇబ్బందులను తెలుసుకోవడంతో పాటు తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ల నత్తనడకన సాగుతుండడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేనియెడల బిజెపి పిలుపు మేరకు అందోళనలు చేస్తామ న్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గుగ్గిళ్ల శ్రీనివాస్, మ్యాకాల రజినీకాంత్‌రెడ్డి, బండ జగన్ యాదవ్, చేపూరి తిరుపతి, కక్కర్ల దామో దర్‌గౌడ్, కంది సత్యనారాయణరెడ్డి, మామిడి కరుణాకర్‌గౌడ్, కొండబ త్తిని సతీష్, ఎడమల రాజారెడ్డి, ముంజ సాగర్‌గౌడ్, శ్రీకాంత్, బండ సుమన్ యాదవ్, నాగు అజయ్, పుట్ట లక్ష్మణ్, బింరెడ్డి లక్ష్మారెడ్డి, కిష్టారెడ్డి, తాటిపాముల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## అకాల వర్షాలతో అల్లాడిన రైతులను ఆదుకోవాలి

### -బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి



కలెక్టర్‌కు వినతి పత్రం అందచేస్తున్న మల్లేపల్లి రాజేందర్‌రెడ్డి

**సంగారెడ్డి టౌన్, మే 20, ప్రభాతవార్త :** అకాల వర్షాలతో ఆర్థికంగా నష్టాలకు గుర్రైన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు మల్లెపల్లి రాజేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో జిల్లా కలెక్టర్‌కు రైతులన ఆదుకోవాలని వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలకు తడిసి పోయిన వరి ధాన్యంను వెంటనే ఐకెపి కేంద్రాల్లో కొనుగోలు చేయాలన్నారు. వడ్లలో తేమ శాతం 15, 17 కాకుండా 20 శాతంగా కొనుగోలు చేయాలన్నారు. గత దశాబ్ద కాలంగా రైతుల నుంచి వసూలు చేసిన హమాలీ డబ్బులలో సగం ప్రభుత్వం భరించి రైతులకు అందచేస్తామని హామి చేసినందుకు వెంటనే రైతులకు సగం హమీలు డబ్బులను రైతుల బ్యాంకు ఖాతల్లో జమచేయాలని సూచించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్‌పాండే, ప్రధాన కార్యదర్శి మాణిక్‌రావు, మున్సిపల్ కౌన్సిలర్లు మందుల నాగరాజ్, కసిని వాసు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ రాజగౌడ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయ్‌కుమార్, మీనా గౌడ్, శ్రీశైలం, బిక్షపతి, చల్లా ప్రభాకర్‌రెడిన్డ, విశ్వనాథ్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలందించాలి : డిఎంహెచ్ఓ వినోద్ బాబ్జి



చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులతో మాట్లాడుతున్న డిఎంహెచ్ఓ వినోద్ బాబ్జి

**చేర్యాల,మే21, ప్రభాతవార్త** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలందించాలని డిఎంహెచ్ఓ వినోద్ బాబ్జి తెలిపారు. సోమవారం చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రిని డిఎంహెచ్ఓ వినోద్ అకస్మికంగా తనిఖీలు చేశారు. అనంతరం ఆసుపత్రి సూపర్ ఇంటెండెంట్,సిబ్బందితో మాట్లాడుతూ నార్మల్ డెలివరీల సంఖ్య పెంచాలని, తల్లి,బిడ్డల సంరక్షణ చర్యలు చేపట్టి ఐపి,ఓపి సంఖ్యను పెంచాలని సూచించారు. అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని సిబ్బందికి తెలిపారు. ఆయన వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ స్రవంతి,డాక్టర్లు తిరుపతి,మై మున్నిసా,లతా,శ్రీనివాస్, సిహెచ్ఓ సుధీర్, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

# కార్యదర్శులకు తమ సొంత డబ్బులు ఖర్చు పెట్టే విధానం నుండి మినహాయించాలి



నర్సాపూర్‌లో ఎంపిడివో మధులతకు వినతి పత్రం సమర్పిస్తున్న మండల గ్రామ పంచాయతీ కార్యదర్శులు

**నర్సాపూర్ మే, 20. ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీలలో జరిగే పనుల నిర్వహణకు పంచాయతీ కార్యదర్శులు తమ సొంత జేబుల నుండి ఖర్చు పెట్టే విదానం నుండి తమను మినహాయించాలని కోరుతూ సోమవారం నర్సాపూర్ ఎంపిడివో మధులత కు ఎంపివో వైద్య శ్రీనివాస్ సమక్షంలోమండలంలోని కార్యదర్శులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ గ్రామ పంచాయితీలలో పనుల నిర్వహణ నిమిత్తం ప్రభుత్వం నుండి ఎటువంటి నిధులు రాకపోవడంతో గ్రామ పంచాయతీ పనుల నిర్వహణకు గ్రామ కార్యదర్శుల జేబుల నుండి ఖర్చు పెట్టి గ్రామ పంచయతీలను నడుపుతున్నారు. గ్రామ పంచాయతీల నిర్వహణకు ట్రాక్టర్ కు డీజిల్, ,శానిటేషన్, బోర్‌ల రిపేర్‌లు, పైప్‌లైన్‌ల లీకేజీలు, వీధి దీపాల నిర్వహణ వంటి పనులకు కార్యదర్శులు తమకు వచ్చె జీతం నుండి ఖర్చు పెడుతున్నామని తెలిపారు. తమకు వచ్చె జీతం గ్రామ పంచాయతీల నిర్వహణకు అవుతుండగా కుటుంభ పోషణ బారమై అప్పుల పాలవుతున్నామని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఆరు నెలల నుండి గ్రామ పంచాయతీలకు ఎటువంటి నిధులురానందున ఎంపిడబ్ల్యు వర్కర్స్‌ల జీతాలు, కరెంటు బిల్లులు కట్టలేని సరిస్థితులు నెలకొందన్నారు. ఈ మేరకు జూన్ 1 నుండి ఎంపిడబ్ల్యు వర్కర్‌లు విధులకు హాజరుకాలేమని తెలుపుతూ ఈవినతి పత్రం ఇస్తున్నట్లు వారు తెలిపారు. ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభం నుండి ఇప్పటి వరకు కార్యదర్శులు సొంతగా ఖర్చు పెట్టిన డబ్బులు కూడ ఇవ్వాలని పేర్కొన్నారు. ఇట్టి ఆర్తిక పరమైన బారాన్ని పంచాయతీ కార్యదర్శుల పై పడకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలోగ్రామ పంచాయతీ కార్యదర్శులు మల్లేషం, తారాసింగ్, శ్రీనివాస్, లక్ష్మణ్, రమేశ్, వంశీ, రవి,లలిత, సంగీత, ఊహా,శృతీజ, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### బిజెపి మండల అధ్యక్షులు రాజు



తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

**బెజ్జంకి, మే 20, ప్రభాతవార్త :** అకాల వర్షం కారణంతో పాటు ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య ధోరణితో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే అదుకోవాలని కోరుతూ మండల బిజెపి అధ్యక్షులు కొలిపాక రాజు అధ్వర్యంలో సోమవారం మండల నాయకులు తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ అలస్యమవుతుండడంతో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిరీక్షించాల్సి వస్తుందన్నారు. అకాల వర్షంతో ధాన్యాన్ని కాపాడుకోవడానికి సరిపడా టార్పలిన్ కవర్లు అందుబాటులో లేకపోవడంతో ధాన్యం తడిసిపోతుందన్నారు. కొనుగోలు సమయంలో కోతలు విధించి రైతులను మోసం చేస్తున్నారని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే బిజెపి అధ్వర్యంలో అందోళన చేస్తామన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి స్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర చెల్లించాలన్నారు. కార్యక్రమం లో పార్టీ నాయకులు సంగా రవి, బమండ్ల జ్యోతి, కచ్చు సంపత్, రామచంద్రం, బండి పల్లి సునీత, గంప రవికుమార్, లింగాల లావణ్య, ఒగ్గు కనకయ్య, బుర్ర కిషన్, గొడుగు సంపత్, శీలం వెంకట్ పాల్గొన్నారు.

# దళితుల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలను రూపొందించాలి

### డిబిఎఫ్ వ్యవస్థాపకులు కొరివి వినయ్‌కుమార్

**మిరుదొడ్డి, మే 20, ప్రభాతవార్త:** దళితుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించాలని దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని లింగుపల్లి డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. అనంతరం జరిగిన డిబిఎఫ్ కార్యకర్త సమావేశంలో వినయ్‌కుమార్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలుకు ఒత్తిడి తీసుకరావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన అరు గ్యారెంటీలతో పాటు దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. అంబేద్కర్ భరోసా పథకం అమలుకు ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి చట్టం కింద నిధులను ఖర్చు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార కేసులలో పోలీసుల నిర్లక్ష్యం తగదన్నారు. త్వరలో సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసి దళితుల అభివృద్ధిపై చర్చిస్తామన్నారు. కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, జిల్లా ఉపాధ్యక్షులు బీమ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



డిబిఎఫ్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

## వికలాంగుడికి వీల్ చైర్ అందజేత

**నర్సాపూర్ మే, 20. ప్రభాతవార్త :** తల్లిదండ్రులులేని అనాధకు ఆలనాపాలనా లేక అలమటిస్తు నడువలేని స్థితిలో ఉన్న ఓ వికలాంగుడికి నర్సాపూర్‌ఐసిడిఎస్ ప్రాజెక్టిసిడిపివో హేమాబార్గవి సహకారంతో నర్సాపూర్ మండలంలోని ఆద్మాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బోడ గట్టు తండాకు చెందిన జర్‌పుల దేవిసింగ్‌కు వీల్‌చైర్ అందజేయడం జరిగింది. తల్లిదండ్రులులేని ఆలనాపాలనా లేకఅలమటిస్తు నడువలేని స్థితిలోఉన్న దేవిసింగ్ దీన పరిస్థితి విషయం తెలుసుకున్న బంజారా దివ్యాంగ ఐక్య సమితీ మెదక్ జిల్లా అధ్యక్షులు మాలోత్ విఠల్‌నాయక్, ఉపాధ్యక్షులు రాజులు స్పందించి నర్సాపూర్‌సిడిపివో హేమాబార్గవి సహకారంతో వారి సమక్షంలో దేవిసింగ్ కు వీల్‌చైర్ ను అందజేశారు. వికలాంగుడు దేవిసింగ్ దీనస్థితిని చూసి వీల్‌చైర్ అందించేందుకు సహకరించిన సిడిపివో హేమాబార్గవికి వారు కృతజ్ఞతలు తెలియజ్జేశారు.